విశాలాంధ్ర గుంటూరు జిల్లా

కొత్తగూడెం ఎమ్మెల్యేను కలిసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-పొన్నూరు: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బంధువులను కలిసేందుకు పొన్నూరు ప్రాంతానికి విచ్చేసిన కొత్తగూడెం ఎమ్మెల్యే, సీపీఐ నాయకుడు కూనంనేని సాంబశివరావును స్థానిక సీపీఐ, ఏఐటీయూసీ, నాయకులు ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎంఎం ఖుద్దూస్ ఇంట్లో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. దృశ్యాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ ప్రధాని మోడీ పాలనలో దేశంలో రాక్షస పాలన సాగుతుందన్నారు. స్థానికంగా సీపీఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ, ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఆరేటి సురేష్, గోగినేని పరశురామయ్య తదితరులు పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు రూ.10 వేలు అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి : తాడేపల్లి పట్టణ పరిధిలోని ముంగర కృపారావు(62) మంగళవారం సాయంత్రం కన్నుమూశారు. ఆయన మరణ వార్త తెలుసుకున్న టీడీపీ నాయకులు నారా లోకేష్‌కి తెలియచేయగా వెంటనే స్పందించిన లోకేష్ మట్టి ఖర్చులు నిమిత్తం రూ.10 వేలు ఆర్థిక సహాయాన్ని పంపించారు. బుధవారం టీడీపీ పట్టణ అధ్యక్షులు వల్లబనేని వెంకట్రావు ఆధ్వర్యంలో పట్టణ ప్రధాన కార్యదర్శి ధారా దాసు, టీడీపీ నాయకులు ముంగర కృపారావు కుటుంబానికి రూ.10 వేలు అంద జేశారు. టీడీపీ నాయకులు తుడిమెల్ల వజ్రబాబు, దేరంగుల సింహచలం, సురేష్, కుమారి, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

37వ రోజుకు చేరిన అంగన్వాడీల సమ్మె

విశాలాంధ్ర-తెనాలి : 37వ రోజుకు చేరిన అంగన్వాడీల కార్యకర్తల నిరవధిక సమ్మె. సీపీఎం జిల్లా కమిటి నాయకులు ఎన్.భవన్నారాయణ మాట్లాడుతూ తమ పార్టీ కార్యకర్తలు గత 5వారాలుగా అంగన్వాడీల న్యాయమైన పోరాటానికి మద్దతుగా ప్రజల్లో ప్రచారం చేస్తున్నారని, పాలకపార్టీ నాయకులు కొంతమంది కావాలనే అంగన్వాడీ కార్యకర్తలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీలు కూడా సమ్మె పరిష్కారానికి కృషి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అంగన్వాడీల పోరాటం తప్పక విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. యుటిఎఫ్ నాయకులు టి.శివశంకరరావు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు కుమారి, పావని, రాధకుమారి, నీలవేణి, సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

బొంగరాలబీడు మహాప్రస్థానం అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

విశాలాంధ్ర-గుంటూరు : స్థానిక బొంగరాలబీడు మహాప్రస్థానం అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని కమిటీ కార్యదర్శి యార్లగడ్డ అంకమ్మ చౌదరి పిలుపునిచ్చారు. చెరుకూరి చినమాల కొండయ్య ధర్మపత్ని చెన్నమ్మ, శ్రీనివాసరావు ధర్మపత్ని శ్రీలక్ష్మిలు రూ.2,01,116లు చెక్కును కమిటీ సభ్యులకు బుధవారం అందజేసారు. ఈ సందర్భంగా కమిటీ వారికి ధన్యవాదాలు తెలియజేసింది. స్మశాన వాటిక అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోశాధికారి లంక విజయసారథి, సభ్యులు కల్లూరు రమణయ్య, జంగాలపల్లి పార్థసారథి, ధనియాల గాంధీ, కూనల మాలకొండయ్య తదితరులు పాల్గొన్నారు.

చేనేత సహకార సంఘ ఆఫీస్ బ్యారర్లతో సమావేశం

విశాలాంధ్ర-మంగళగిరి : శాసనమండలి సభ్యులు మురుగుడు హను మంతరావు ఆహ్వానం మేరకు ఎమ్మెల్సీ కార్యాలయంలో బుధవారం మంగళగిరి నియోజవర్గలోని చేనేత సహకార సంఘ ఆఫీస్ బ్యారర్లతో వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి, పట్టణ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావుతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చేనేత సొసైటీలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వం నుంచి పరిష్కారం కోసం అభ్యర్థనలు స్వీకరించి వాటి పరిష్కారం కోసం సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అట్లాగే ఆప్కో నుంచి ఏవైనా బకా యిలు ఉన్న వాటి మంజూరు కోసం కృషి చేయగలమని తెలియజేశారు. ఈ విషయంలో జగన్‌మోహన్‌రెడ్డి చేనేతలకు ఈ నియోజకవర్గం కేటాయించడం పట్ల హర్షం ప్రకటించి తమ సహకారం చేనేత వర్గాలకే ఉంటుందని చేనేత సహకార సంఘ నాయకులు తెలియజేశారు.

యువనేత సమక్షంలో 50 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-తాడేపల్లి : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మంగళగిరి నియోజకవర్గానికి వైసీపీ నేతలు టీడీపీ వైపు ఆకర్షితులవుతున్నారు. మంగళగిరి సమగ్రాభివృద్ధి యువనేత లోకేష్ ద్వారా మాత్రమే సాధ్యమని నమ్ముతున్న వైసీపీ నేతలు టీడీపీ తీర్థం పుచ్చుకుంటున్నారు. తాజాగా తాడేపల్లి మండలం ఉండవల్లికి చెందిన 50 వైసీపీ కుటుంబాలు నారా లోకేష్ సమక్షంలో టీడీపీలో చేరాయి. ఉండవల్లికి చెందిన వైసీపీ ముఖ్యనేతలు డాకారపు అప్పారావు ఆధ్వర్యంలో 40 కుటుంబాలు, బీసీ నేతలు వంగా సత్యనారాయణ, అట్ల శ్రీనివాసరావు నేతృత్వంలో మరో 10 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వీరందరికీ యువనేత లోకేష్ పసుపు కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గ అభివృద్ధికి నారా లోకేష్ రూపొందించిన ప్రణాళికలు బాగున్నాయని, ఆయన ద్వారా నియోజకవర్గం సర్వతో ముఖాభివృద్ధి చెందగలదన్న ఆశాభావాన్ని వ్యక్తంచేశారు. రాబోయే ఎన్నికల్లో లోకేష్ విజయానికి కృషిచేస్తామని చెప్పారు. యువనేత లోకేష్ మాట్లాడతూ నాయకులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానీయబోనని తెలిపారు. కార్యక్రమంలో తాడేపల్లి మండల రూరల్ అధ్యక్షులు అమరా సుబ్బారావు, నియోజక వర్గ పరిశీలకులు ముమ్మిడి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి లామ్ నరేష్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దొప్పలపూడి జ్యోతి బస్సు, గాదె వినయ్, వల్లభాపురం శంకర్, వంగా నరేంద్ర, పద్యాల కమల నాయుడు, బొబ్బా రవితేజ, సిగిరిసెట్టి లీలా కృష్ణా, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రకటన

నా క్లయింట్ అయిన కాట్రగడ్డ నాగేశ్వరరావు, S/o. రామయ్య, వయస్సు 72 సం. గవర్నమెంట్ రిటైర్డ్ ఉద్యోగి, చింతలతోపు, జగ్గయ్యపేట అయిన సదరు నా క్లయింట్ శ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి, జగ్గయ్యపేట కోర్టు నందు ఇంజక్షన్ దావా దాఖలు చేసియున్నారు. దాని నెం.206/2022 సదరు దావానందు మొదటి ప్రతివాది అయిన కట్టెవరపు యశోద భర్త - రాజు, తెనాలి టౌన్ & మండలం, గుంటూరు జిల్లా వాసి అయివున్నారు. సదరు శ్రీ జగ్గయ్యపేట కోర్టు వారు ద్వారా సమన్లు పంపినను మీకు అందకుండా తిరిగి వచ్చుచున్నందున సదరు శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం మీ హాజరు నిమిత్తం మీకు ఈ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాను. సదరు కోర్టు వాయిదా ది.29.01.2024 అయివున్నది. ఈ ప్రకటన అనంతరం కూడా సదరు పై తేదీన మీరు కోర్టుకు హాజరు కాని యెడల మీ పరోక్షములో మీకు వ్యతిరేకముగా కోర్టు నిర్ణయం తీసుకొనబడును ఇందుమూలముగా తెలియజేయటమైనది.

కె. నరసింహారావు,
(వాది తరుపు అడ్వకేట్)
జగ్గయ్యపేట, యన్.టి.ఆర్. జిల్లా.
సెల్ నెం. 9392724727.

అంబేద్కర్ చిరస్మణీయుడు : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్వాతంత్ర్య భారత దేశంలో అన్ని వర్గాల ప్రజలు సమానత్వంతో, సమాన హక్కులతో సుభిక్షంగా జీవించటానికి భారత రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు భారతరత్న డా. బిఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 125 అడుగుల భారతరత్న డా.బీఆర్ అంబేద్కర్ సామాజిక న్యాయ మహాశిల్పం జనవరి 19వ తేదీన విజయవాడలో ఆవిష్కరణ సందర్భ ంగా బుధవారం కలెక్టరట్‌లోని ఎస్ఆర్ శంకరన్ హాలులో నిర్వహించిన సామాజిక సమాతా సంకల్ప జిల్లా స్థాయి కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి, కమిషనర్ కీర్తీ చేకూరి, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరావుతో కలసి పాల్గొన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ జీవిత చరిత్ర విశేషాలతో రూపొందిం చిన ఫోటో ప్రదర్శనను కలెక్టర్ ప్రారంభించి, అధికారు లతో కలసి ఫోటో ప్రదర్శ నను తిలకించారు. అనంతరం ఎస్ఆర్ శంకరన్ హాలులో అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించి అంబేద్కర్ జీవిత విశేషాల లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. అంబేద్కర్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాలను, సమాజానికి అందించిన సేవలను భావితరా లకు తెలియ చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. సమావే శంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు రవీందర్‌రావు, లక్ష్మీ కుమారి, డ్వామా పీడీ శివరామిరెడ్డి, డీఎస్ఓ కోమలి పద్మ, డిప్యూటీ కలెక్టర్ (ట్రైనీ) కె స్వాతి, డీపీఓ శ్రీదేవి, డీటీసీ షేక్ కరీం తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సౌకర్యాల కల్పనకు చర్యలు : జిల్లాలోని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పూర్తి స్థాయిలో మౌలిక సౌకర్యాల కల్పనకు అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశమ ందిరంలో పోలింగ్ కేంద్రాలలో మౌలిక సౌకర్యాల కల్పనపై ఈఆర్వోలతో, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

సీఆర్ నగర్‌లో క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష శిబిరం

- ప్రారంభించిన సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు చౌడవరంలోని సీపీఐ కాలనీ చంద్ర రాజేశ్వరరావు(సీఆర్) నగర్‌లో అమెరికన్ ఆంకాలజీ ఇన్‌స్టిట్యూట్ ద్వారా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు బుధవారం ఉచితంగా నిర్వహించారు. క్యాన్సర్ లక్షణాలు కలిగిన వారికి వైద్యులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి ప్రారంభించగా డాక్టర్ సౌమ్య, శ్రీనాథ్, అమెరికన్ ఆంకాలజీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ శిబిరంలో అనేకమందికి పరీక్షలు నిర్వహించడం జరిగింది. అలాగే శంకర్ కంటి ఆసుపత్రి ద్వారా కంటి చూపు మందకిచ్చిన వారికి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శంకర్ కంటి ఆసుపత్రి వారిచే ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని మాల్యాద్రి వెల్లడించారు. గతంలో శంకర్ కంటి ఆసుపత్రి వారి ద్వారా మూడు క్యాంపులు నిర్వహించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా పలువురికి ఆపరేషన్లు నిర్వహించడం జరిగిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, దేవా నాయక్, బుజ్జి, సుబ్బారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

షర్మిల నియామకం పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం

విశాలాంధ్ర-మంగళగిరి : ఏపీ పీసీసీ అధ్యక్షురాలుగా ఎం.షర్మిలను కాంగ్రెస్ అధిష్టానం నియమించడం పట్ల మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం వస్తుందని తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్ సలీం, పట్టణ అధ్యక్షులు కె.జీవన్ సాగర్, ఆర్. హనుమంతరావు, చిలక కార్తీక్, ఈ శివాజీ, కె.నాగరాజు, ఏ.వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల చైర్మన్‌ల నియామకం

విశాలాంధ్ర-గుంటూరు : కాంగ్రెస్ పార్టీ గుంటూరు నగర అనుబంధ విభాగాల చైర్మన్‌లను నియమిస్తూ ఆయా విభాగాల రాష్ట్ర చైర్మన్‌లు ఉత్తర్వులు జారీ చేశారు. గుంటూరు నగర ఎస్సీ సెల్ చైర్మన్‌గా పిడతల భాగ్యరాజ్, ఎస్టీ సెల్ చైర్మన్‌గా కేతవ లక్ష్మణ్ నాయక్, ఓబీసీ సెల్ నగర చైర్మన్‌గా ముద్ద శివశంకర్, మైనారిటీ సెల్ చైర్మన్‌గా షేక్ జుబేర్‌లను నియమించారు. ఈ నియామకాలకు కృషి చేసిన పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్‌వలి, కాంగ్రెస్ పార్టీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర చైర్మన్‌లకు, పార్టీ నగర అధ్యక్షులు ఉస్మాన్‌లకు నూతన చైర్మన్‌లు కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు మహారక్తదాన శిబిరం

విశాలాంధ్ర-గుంటూరు : విజయవాడలో ఈ నెల 19వ తేదిన జరిగే 125 అడుగుల భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సమాజ సేవకులు, సేవారత్న అవార్డు గ్రహీత కోడిరెక్క కోటిరత్నం పిలుపునిచ్చారు. విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ఆవరణలో ఈ నెల 18న ఉదయం 9 గంటలకు మహా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మానవతావాదులు, అంబేద్కర్ వాదులు, విద్యావం తులు, వివిధ దళిత ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు ఈ రక్తదాన శిబిరంలో పాల్గొనాలని కోరారు.

జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రజలకు ఎంతో మేలు

విశాలాంధ్ర-తెనాలి : జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమము ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని తెనాలి పురపాలక సంఘ కమిషనర్ మేడికొండ జశ్వంతరావు అన్నారు. స్థానిక చినరావూరులోని సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ శిబిరంలో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కారుమూరు హెలెన్ నిర్మల, డాక్టర్ దివికిషోర్ కుమార్, డాక్టర్ పి.ఉషారాణి, డాక్టర్ వి.లిఖిత, డాక్టర్ టి.వినీల్ పాల్గొనగా జనరల్ ఓపీ 97 మంది, గైనకాలజి ఓపీ 13 మంది, జనరల్ మెడిసిన్ ఓపీ 58 మంది, ఆప్తోమెట్రీషియన్ ఓపీ 38 మందిని పరీక్షించడం జరిగింది. కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ కొర్రా యశోద, సహాయ మలేరియా అధికారి చిరసాని ప్రభాకర రెడ్డి, యూఎల్‌బీ ఆరోగ్య విస్తరణాధికారి అందె బాలచంద్రమౌళి, ఆషా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుంతల రోడ్లపై గుంత పునుగులు వేసి నిరసన

విశాలాంధ్ర-గుంటూరు : గుంటూరు తూర్పు నియోజకవర్గం బస్టాండ్ సమీపంలో ఉన్న రైతు మార్కెట్ వద్ద రోడ్ల పరిస్థితి దారుణంగా ఉన్నప్పటికీ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే, అధికారులు స్పందించకపోవడంతో పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, డీసీసీ అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, నగర అధ్యక్షులు షేక్ ఉస్మాన్ నేతృత్వంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా, నగర కమిటీల ఆధ్వర్యంలో గుంటూరు గుంత రోడ్లపై గుంత పునుగులు వేసి బుధవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు షేక్ కరీం మాట్లాడుతూ గుంటూరు నగరంలో దెబ్బతిన్న రోడ్ల మరమ్మత్తులు త్వరగా పూర్తి చేయాలని, లేనిపక్షంలో ఎమ్మెల్యే కార్యాలయాన్ని, అధికారుల కార్యాలయాలను అడ్డుకుంటామంటూ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ నగర ఇన్‌చార్జ్ అధ్యక్షులు ఏసు రాజు, తిరుమలరావు, మదన్, సుమంత్, ఏసు బాబు, రెహ్మాన్, జానీ, పెద్దఎత్తున నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీది రాక్షస పాలన : ఎమ్మెల్యే కూనంనేని

విశాలాంధ్ర-పొన్నూరు: దేశంలో అన్ని వ్యవస్థల్ని మేనేజ్ చేయడం ద్వారా రాక్షసపాలను నరేంద్ర మోడీ కొనసాగిస్తున్నారని తెలంగాణ రాష్ట్రానికి చెందిన కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు దుయ్యబట్టారు. స్థానిక ఏపీటీఎఫ్ నాయకులు ఎం ఎం ఖుద్దూస్ ఇంటికి బుధవారం విచ్చేసిన ఆయన మీడియాతో మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి జతకట్టి రాక్షస పాలనను కొనసాగిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మోడీకి అనుకూలంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని అన్నారు. అధికారం కోసం బిజెపి నేత, దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఎల్ కె అద్వానీని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తన చెల్లెలు షర్మిలను బలి పశువులను చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బీజేపీతో జతకట్టి రాష్ట్రంలో టిడిపితో రాజకీయం చేసే పవన్ కళ్యాణ్ నిలకడ లేని వ్యక్తి అని ఆయన పేర్కొన్నారు. నారా చంద్రబాబు నాయుడు భయంతో రాజకీయాలు చేస్తున్నారని భయాన్ని వీడి లౌకిక పార్టీలైన సీపీఐ, సీపీఎం భావసారూప్యత కల పార్టీలతో తెలుగుదేశం పార్టీ ఎన్నికలలో ముందుకెళ్లాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్, పీపీఎన్ కళాశాల అధ్యాపకులు చిత్తరంజన్, శివాజీ, హర్ష, రోటరీ క్లబ్ సీనియర్ నాయకులు పాములపాటి రవీంద్రనాథ్, ఎంఎం జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణకు అందరికి ఆహ్వానం : డాక్టర్ గోళ్ళమూడి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: విజయవాడ నగరంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్రంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీలను, దళిత గిరిజన బహుజన సంఘాలన్నిటిని కార్యక్రమానికి ఆహ్వానించి, బౌద్ధ సాంప్రదాయాలతో విగ్రహ ఆవిష్కరణ జరగాలని ఐడియా, ఇద్వా వ్యవస్థాపక అధ్యక్షులు సామాజిక వేత్త డాక్టర్ గొళ్ళమూడి రాజా సుందర బాబు ప్రభుత్వానికి సూచించారు. బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమైన ప్రాజెక్టులలో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను కూడా పిలవడం ఆరవ ఆనవాయితుగా వస్తుందని అది చాలా సత్సంప్రదాయమని అదే విధానాన్ని పాటించి అంబేద్కర్ అందరివాడని తెలియ చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం ఇద్వా సంఘం చేసిన, నిరంతర పోరాటం వల్ల ఏర్పడిందని విగ్రహం నిర్మాణం కోసం పోరాడిన సంఘాలు సంఘాల నాయకులకు రాష్ట్ర ప్రభుత్వ సత్కరించాలని వారి సేవలను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఇద్వా సంఘ వ్యవస్థాపక అధ్యక్షురాలు బేతపూడి భారతి, కూరపాటి అజయ్, జడ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

సామాజిక, రాజకీయ రుగ్మతలకు వ్యతిరేకంగా కళాకారులు ఉద్యమించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : సామాజిక, రాజకీయ, సాంస్కృతిక రుగ్మతలకు వ్యతిరేకంగా కళాకారులు తమ ఆట-పాటల ద్వారా ఉద్యమించి ప్రజలను జాగృతులను చేసి పరిష్కార మార్గాలను సూచించాలని మాజీమంత్రి, ప్రముఖ భాష సాంస్కృతిక సేవకులు మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. జన చైతన్య వేదిక, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సంయుక్తంగా గుంటూరులోని అన్నమయ్య కళా వేదికలో నిర్వహించిన 'పాటకు పట్టాభిషేకం' కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ స్వతంత్ర ఉద్య మంలో పాట ప్రముఖ పాత్ర పోషించిందని అన్నారు. 1990 నుంచి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి వివిధ కళా జాతాలను నిర్వహిస్తూ అక్షరాస్యత ఉద్యమం, సారా వ్యతిరేక ఉద్యమంలతో పాటు శాస్త్రీయ భావజాల వ్యాప్తి కోసం కృషి చేస్తున్నారని కొనియాడారు. పురస్కార గ్రహీత షేక్ హబీబ్ మున్నీషా బేగంకు లక్ష రూ. నగదును అందించి శాలువాతో, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి గని, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి. చంద్ర నాయక్, ఆంధ్ర ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు జగన్, మస్తానయ్య, పావులూరి రమేష్, చిట్టినేని లక్ష్మీనారాయణలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంకల్ప సభ విజయవంతం కావాలని ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ గురువారం తలపెట్టిన బీసీ సంకల్ప మహా సభను ఎటువంటి నిర్విఘ్నాలు లేకుండా బీసీలకు మంచి జరిగి మంగళగిరిలో బీసీలకు రాజ్యాధికారం రావాలని కోరుతూ బీసీ సంక్షేమ సంఘం మహిళా కమిటీ సభ్యులు, మంగళగిరి పట్టణ అధ్యక్షురాలు జి.జయలక్ష్మి, వెంకటేశ్వరమ్మ, వరలక్ష్మి, సీతాకోటేశ్వరమ్మ, బైపాస్ రోడ్డులో గల కనకదుర్గమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో కే-బ్రిడ్జ్ పాఠశాల ప్రారంభం సంతోషకరం

విశాలాంధ్ర-నరసరావుపేట : జీవితంలో అందరికి సమయపాలన, క్రమశిక్షణ, కష్టపడి పనిచేసే తత్త్వం అవసరం అని తద్వారా అవి ఉన్నత శిఖరాలకు చేరుస్తుందని మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. బుధవారం నరసరావుపేట గుంటూరు రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కే-బ్రిడ్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమములో ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ప్రారంభోత్సవ అనంతరం మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు మాట్లాడుతూ గుడి ఎంత ప్రవిత్రమైనదో బడి కూడా అంటే ప్రవిత్రమైనదని, గుడిలో దైవత్వం ఉంటే బడిలో దైవ సమానులైన గురువులు పిల్లలకు జ్ఞానాన్ని అందిస్తారన్నారు. కే-బ్రిడ్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సీబీఎస్ సిలబస్‌తో ఏర్పాటు చేసిన వెంకట రావు కృషి అభినందనీయమ న్నారు. విద్యార్థులు టీవీ, మొబైల్ వినియోగాన్ని అవసరం మేరకు ఉపయోగించు కోవాలని, మితిమీరి వినియోగం వల్ల జడత్వం ఏర్పడుతుందన్నారు. తొలుత మాతృ భాష, తదుపరి బ్రదర్ భాష అనంతరం పరభాష అలవరచుకో వాలన్నారు. రాష్ట్రపతి, ప్రధానమంత్రి, మాజీ జీజీ కూడా మాతృ భాషలో చదివిన వారే అని తెలిపారు. పిల్లలకు సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వ సంపదను తెలియచేయాలన్నారు. విద్యా సంస్థలు వ్యాపార ధోరణి వీడి, అనువైన ఫీజులతో నాణ్యమైన విద్యను అందించాలని, విద్యార్థులలో వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీయాలన్నారు. పిల్లలకు ఆట, పాటలతోపాటు శారీక శ్రమ అవసరం అని, అంతేకాకుండా ప్రకృతితో (గాలి, నీరు, వాయువు వంటివి) సాన్నిహిత్యం అలవాటు చేయాలన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ పల్నాడు జిల్లా నరసరావుపేట కు మణిహారం కే-బ్రిడ్జి ఇంటర్నేషనల్ పాఠశాల అని కొనియాడారు. నరసరావుపేట ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు, నాయకులు, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

గుంటూరు సిటీ, పొత్తూరివారితోట 4వ లైను, ప్రస్తుతం: గుంటూరు సిటీ, లాలాపేట, ముఫ్తీ స్ట్రీట్, డోరు నెం.18-18-99 రు కాపురస్తులు ఫిరోజ్ ఖాన్ గారి భార్య రజియా ఖాన్ (సెల్: 99636 39062) అను నేను నా పేరిటకు రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.648/2015నకు లింకు దస్తావేజులు అయిన ద.నెం.10669/2014రు, ద.నెం.10112/2012 ఒరిజినల్స్‌ను ది.29-12-2023న ఆనందపేట ఏరియాలో పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

దస్తావేజులు పోయినవి

గుంటూరు సిటీ, భారత్‌పేట 6/1వ లైను, డోరు నెం.4-15-46/4 రు కాపురస్తులు లేటు దేవరపల్లి వసంతరావు గారి కుమారుడు దేవరపల్లి దేవదాసు రాజేంద్ర కుమార్ (సెల్: 9059657775) అను నేను నా పేరిటకు రిజిష్టరు కాబడిన వీలునామా నెం.44/2010 (బుక్-3) మరియు లింకు దస్తావేజు నెం.2069/1972 ఒరిజినల్స్‌ను ది.14-12-2023న నా ఇంటి వద్ద నుండి అరండల్‌పేట ఏరియాకు జిరాక్సుకై వెళ్తుండగా పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

చల్లా కల్పనను అన్ని విధాలుగా ఆదుకుంటామాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గుంటూ రు జేకేసీ కళాశాల విద్యార్థిని చల్లా కల్ప నను అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. జాతీయ స్థాయిలో సత్తా చాటి సౌత్ వెస్ట్ ఆసియన్ త్రోబాల్ చాంపియన్‌షిప్ పోటీలకు భారతదేశం తరపున ఎంపికైన చల్లా కల్పనకు బుధవారం మంత్రి విడదల రజిని ఆర్థిక సాయం అందజేశారు. ఈ సంద ర్భంగా మంత్రి రజిని మాట్లాడుతూ జాతీయ స్థాయి టోర్నమెంట్లలో కల్పన రాష్ట్రం తరపున త్రోబాల్ పోటీల్లో సత్తా చాటిందని చెప్పారు. రాష్ట్రానికి ఎన్నో విజయాలు అందించిన కల్పన జాతీయ జట్టుకు ఎంపికై అంతర్జాతీయ స్థాయిలో కూడా సత్తా చాటే అవకాశాన్ని పొందిందని తెలిపారు. వచ్చే నెలలో దుబాయ్‌లో జరిగే సౌత్‌వెస్ట్ ఆసియన్ త్రోబాల్ చాంపియన్ షిప్ పోటీలకు కల్పన ఎంపికకావడం రాష్ట్రానికి గర్వకారణమని తెలిపారు. ప్రతిభావంతులను వెలికితీసేందుకే, తమ ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర లాంటి అతి పెద్ద కార్యక్రమాన్ని రాష్ట్ర చరిత్రలో తొలిసారి నిర్వహించిందని వెల్లడించారు. కార్యక్రమం ద్వారా మట్టిలో మాణిక్యాలను వెలుగులోకి తీసుకొస్తామని చెప్పారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌళిక వసతుల కల్పనకు చర్యలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడానికి ఏఈల వారిగా కేంద్రాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని ఆదేశించామని తెలిపారు. ఓటర్ల డ్రాఫ్ట్ నోటిఫికేషన్ పై వివిధ రాజకీయ పార్టీలు, ప్రజల నుండి డిశంబర్ 9, 2023 నాటికి అందిన ఫిర్యాదులు, అభ్యంతరాలను పరిష్కరించామని, తుది జాబితా ఈ నెల 22 న కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేస్తుందని పేర్కొన్నారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ, అదనపు కమిషనర్ కె.లక్ష్మీ శివ జ్యోతి, ఏఈఆర్‌ఓలు సిహెచ్. శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, సూపరిండెంట్లు సాంబశివరావు, పద్మ, డిప్యూటీ తహసిల్దార్ బి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

కర సేవకులకు ఆత్మీయ సత్కారం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక చౌత్రా సెంటర్ రామాలయంలో అయోధ్య ఉద్యమంలో పాల్గొన్న కర సేవకులు చెక్క హరి, బద్రి నారాయణలను గుంటూరు ఈస్ట్ 7వ మండలం అధ్యక్షులు తిరువళ్లూర్ వెంకట రమణ ఆధ్వర్యంలో బీజేపీ గుంటూరు జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర కుమార్, తూర్పు అసెంబ్లీ కన్వీనర్ డాక్టర్ ఉమా శంకర్ బుధవారం ఘనంగా సత్కరించారు. ఈ నెల 22న రామాలయం నిర్మాణం ప్రతిష్ట సందర్భంగా ప్రతి ఇంటిపై శ్రీరాముని ధ్వజస్తంభం ఎగురవేసి..ఇళ్లల్లో పూజలు చేసి దీపాలు వెలిగించి శ్రీరాముని జపం చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చరక కుమార్ గౌడ్, కోట బ్రహ్మం, సాధు రామకృష్ణ, పద్మనాభం, ఈదర శ్రీనివాసరెడ్డి, ధవళేశ్వరం సత్యనారాయణ, మల్లాల లక్ష్మణ్, త్రినాధ్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అత్యుత్తమ ర్యాంక్ సాధించడం అభినందనీయం

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: స్వచ్ఛ సర్వేక్షణ్-2023లో గుంటూరు నగరపాలక సంస్థ జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంక్‌లను సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో గుంటూరు నగరానికి అత్యుత్తమ ర్యాంక్ వచ్చిన సందర్భంగా బుధవారం మధ్యాహ్నం నగర పాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి, ఇతర అధికారులు జిల్లా కలెక్టర్‌తో కలిసి ర్యాంక్ మెమొంటోలను చూపించడం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ద్వారా అందుకున్న ఈ ర్యాంకులతో నగర ప్రజలకు మరింత మెరుగైన పారిశుధ్యాన్ని, ఆరోగ్యకరమైన వాతావరణంను అందించడానికి ప్రోత్సాహంగా ఉంటుందన్నారు. డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, బి.శ్రీనివాసరావు, ఎస్.ఈ. సుందర్రామిరెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ Union Bank of India — పొన్నూరు బ్రాంచి, పొన్నూరు, గుంటూరు జిల్లా, ఫోన్ : 08643-242093

బంగారు నగల వేలము నోటీసు

ఇందుమూలముగా తెలియజేయుట ఏమనగా మా బ్యాంకు ద్వారా బంగారు నగలు తాకట్టు పెట్టి తీసుకున్న ఋణములు ఎన్ని నోటీసులు పంపినను దిగువ తెలిపినవారు తమ బాకీలను చెల్లించియుండలేదు మరియు ఋణము చెల్లించవలసిన కాలము గతించినందున, సదరు బంగారునగలు ది.03-02-2024, శనివారం సాయంత్రం 4.00 గంటలకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేసి వారి పేరునయున్న బకాయిలకు జమకట్టుకొనబడును. వేలములో పాల్గొనదలచినవారు ది.03-02-2024 మధ్యాహ్నం 2.00 గంటలలోపు తమ గుర్తింపుకార్డును చూపి రూ.5,000/-లు ధరావత్తుగా చెల్లించవలయును. ఎట్టికారణము చూపకనే వేలమును రద్దుచేయుటకు గానీ, వాయిదా వేయుటకు గానీ బ్యాంకు వారికి పూర్తి అధికారము కలదు. వేలము వేసినా కూడా బకాయిలు రద్దుకాని యెడల మిగిలిన బకాయి మరియు ఇతర ఖర్చుల కొరకు వారిపై చట్టరీత్యా తగుచర్య తీసుకొని మిగిలిన బకాయిలను వసూలు చేయబడును. ఈ దిగువ పేర్కొనబడిన ఖాతాదారులలో ఎవరైనా మరణించినయెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

ఋణ ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు	మొత్తం తూకం గ్రాములలో
043330100244869	దేశిబోయిన బాపయ్య	17.00

తేది:17-01-2024, ప్రదేశం: పొన్నూరు సం/- అధీకృత అధికారి,యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,పొన్నూరు బ్రాంచి, గుంటూరు జిల్లా.

FEDBANK FINANCIAL SERVICES LIMITED

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

కార్పొరేట్ ఆఫీస్: కనాకియా వాల్‌స్ట్రీట్, ఎ-వింగ్, 5వ అంతస్తు, యూనిట్ నం.501, 502, 511, 512, అంధేరి-కుర్లా రోడ్, చాకాల, అంధేరి ఈస్ట్, ముంబై, మహారాష్ట్ర-400093

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ("ది యాక్ట్") & ది సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("ది రూల్స్") నిబంధనల కింద

ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఫెడ్‌ఫినా) అధీకృత అధికారియైన దిగువ సంతకందారు చట్టం యొక్క సెక్షన్ 13(2) కింద నిబంధన 3తో చదివే చట్టంలోని సెక్షన్ 13(12 కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ నోటీసు అందిన తేదీనుంచి 60 రోజుల్లోగా సదరు నోటీసు(లు)లో పేర్కొన్నట్లుగా మొత్తం బకాయిని చెల్లించవలసిందిగా ఈ కింది ఋణగ్రహీత(లు)కు పిలుపునిస్తూ డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. ఋణగ్రహీత(లు) డిమాండు నోటీసు(ల)ను స్వీకరించకుండా తప్పించుకుంటున్నారని దిగువ సంతకందారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు కాబట్టి నిబంధనల ప్రకారం గోడకు అతికించడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు అందజేత అమలు చేయబడుతున్నది. డిమాండు నోటీసు(ల)లోని అంశాలు ఈ క్రింద క్రింద సంగ్రహించబడ్డాయి:-

వ. నం.	ఋణగ్రహీత/సహ-ఋణగ్రహీతల పేరు ఒకవేళ ఉంటే ఆస్తి హక్కుదారు	హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా ఆస్తుల వివరాలు	చట్టం లోని 13(2) కింద డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం బకాయి
1	ఋణ ఖాతా నెం. FEDVIJSTL0508933 1. ఎం/ఎస్. ఖాదర్ డెయిరీ ఫామ్ (ఋణగ్రహీత) దానికి యజమానిగా ప్రాతినిధ్యం వహిస్తున్న షేక్ ఖాదర్ మస్తాన్ నివసించునది: డి.నం.9-13-855, మహాలక్ష్మీనగర్, స్తంభాల గరువు, వార్డ్ సం.2, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522006. 2. శ్రీ షేక్ ఖాదర్ మస్తాన్ తండ్రి షేక్ చిన మస్తాన్ (సహ-ఋణగ్రహీత) 3. శ్రీమతి షేక్ సైదాబీ తండ్రి షేక్ నన్నే సాహెబ్ (సహ-ఋణగ్రహీత) 4. శ్రీ షేక్ గోపి తండ్రి ఖాదర్ మస్తాన్ షేక్ (సహ-ఋణగ్రహీత) అందరూ నివసించు చిరునామా: డి.నం.4-85, చర్చ్ దగ్గర, మల్లవరం, పెదపలకలూరు, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్-522005	గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, చిన్నపలకలూరు శివారు, మల్లవరం గ్రామ పంచాయతీ ఏరియా, చిన్నపలకలూరు డి.నం.235/బి, ఎసి 2-80 సెంట్లలో గ్రౌండ్ మరియు మొదటి అంతస్తు గల ఆర్‌సిసి భవనంతో పాటు 113 చదరపు గజాల విస్తీర్ణపు ఆస్తి. హద్దులు: తూర్పు: బజారు, దక్షిణం: బత్తుల కోటిరెడ్డి ఆస్తి, పడమర: ఉమ్ముల రాజారెడ్డి ఆస్తి, ఉత్తరం: సోదారపు సూరి ఆస్తి, పై సరిహద్దుల పరిధిలో ఎస్.సి.నం. 00524,00525తో ఉన్న ఆర్‌సిసి డాబా ఇల్లుతో 113 చదరపు గజాల విస్తీర్ణపు స్థలం శ్రీ షేక్ ఖాదర్ మస్తాన్ సొంత ఆస్తి	తేదీ: 16.01.2024 తేదీ: 16.01.2024 నాటికి రూ. 24,18,376/- (ఇరవై నాలుగు లక్షల పద్దెనిమిది వేల మూడువందల డెబ్బై ఆరు రూపాయలు మాత్రమే) ఎన్‌పీఏ తేదీ: 05-12-2023

ఋణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు(ల)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు పరిపూర్ణమయ్యే తేదీ వరకు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చు మరియు దానితో పాటు పైన పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లించాలని దీని ద్వారా సూచించడమైనది. ఫెడ్‌ఫినా హామీ ఉన్న ఋణదాత అని మరియు ఋణగ్రహీతలు (లు) పొందిన ఋణ సదుపాయం స్థిరాస్తి/ఆస్తులు ఋణగ్రహీత(లు) తనఖాగా ఉంచిన హామీగా పెట్టిన ఆస్తి(లు)పై హామీ ఉన్న ఋణం అని ఋణగ్రహీత(లు) గమనించవచ్చు. ఋణగ్రహీత(లు) నిర్దిష్ట గడువులోగా తమ బకాయిలను పూర్తి స్థాయిలో విడుదల చేయడంలో విఫలమైతే, సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులను స్వాధీనం చేసుకునేందుకు అన్ని హక్కులను వినియోగించుకోవడానికి ఫెడ్‌ఫినా కలిగి ఉంటుంది. విక్రయం ద్వారా లేదా చట్టం మరియు నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా బదిలీ చేయడానికి మరియు చెల్లింపును గ్రహించడానికి పరిమితం కాదు. ఫెడ్‌ఫినా అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షిత ఆస్తులు(ల)ను అటాచ్ చేయడానికి మరియు/లేదా సీల్ చేయడానికి కూడా అధికారం కలిగి ఉంది. సెక్యూర్డ్ ఆస్తుల(ల) విక్రయం తర్వాత, ఫెడ్‌ఫినాకు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందేందుకు ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా ఫెడ్‌ఫినాకు ఉంది. ఈ పరిహారం ఫెడ్‌ఫినాకు ఏ ఇతర చట్టం కింద అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు అదనంగా మరియు స్వతంత్రంగా ఉంటుంది. అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, సురక్షితమైన ఆస్తులను విడిపించుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13(8) నిబంధనలను గమనించవలసిందిగా ఋణగ్రహీత(ల)ను కోరడమైనది. మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి, ఋణగ్రహీత(లు) ఫెడ్‌ఫినా యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, హామీగా పెట్టిన ఆస్తి(లు)ని పరిష్కరించడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఇతరత్రా ఏదైనా పద్ధతుల ద్వారా హామీగా పెట్టిన ఆస్తి(ల)ని బదిలీ చేయడం నుండి నిరోధించబడింది / నిషేధించడమైనది. మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు ఋణగ్రహీత(లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ పని వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి దానిని పొందవచ్చును.

తేదీ : 18/01/2024
ప్రదేశము : గుంటూరు

సం/- అధీకృత అధికారి,
ఫెడ్‌బ్యాంక్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

అంగన్వాడీల పోరాటానికి సంపూర్ణం మద్దతు, తెలిపిన సీపీఐ, ఏఐటీయూసీ, రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర-వినుకొండ : స్థానిక సురేష్ మహల్ రోడ్డు లోని అంగన్వాడి సమ్మె శిబిరం ప్రారంభమై బుధవారానికి 37వ రోజుకు చేరిన సందర్భంగా సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ. మారుతి వరప్రసాద్, ఏఐటీయూసీ ఏరియా ప్రధాన కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, సీఐటీయూ నాయ కులు శివరామ కృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఉలవలపూడి రాము, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు శిబిరాన్ని సందర్శిoచి అంగన్వాడీల 37 రోజులుగా చేస్తున్న సమ్మె పోరాటానికి సంపూర్ణ మద్దతు సంఘీభావం తెలియ జేశారు. అంగన్వాడీల సమస్యలు నెరవేరే వరకు బోరు బాటను కొనసాగించాలని న్యాయ మైన మీ సమస్యలు అనివార్యంగా ప్రభుత్వం పరిష్కరించాలని సమ్మెలో ఉన్నటువంటి కార్మికులందరికీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. అంగన్వాడీ నాయకులు మాట్లాడుతూ జగనన్న మూర్ఖత్వానికి ఓ దండం అని ఒంటి కాలు పై నినాదాలు చేశారు ఇన్ని రోజులు సమ్మె నిర్వహించినా ప్రభుత్వానికి ఎందుకు చలనం లేదు ఈ ప్రభుత్వం అంగన్వాడీల పట్ల ఇంత చిన్నచూపు చూడడం సరికాదని అంగన్వాడీల ఓట్లు ఈ ప్రభు త్వానికి అవసరం లేదనడం ఎందుకు అంగన్వా డీలకు రాజకీయాలతో ఎలాంటి సంబంధం లేదు వారి సమస్యల పోరాటం కోసం వారు పోరాడుతున్నారు. అంగన్వాడీ యూనియన్ జిల్లా ట్రెజరర్ ఏఎల్. ప్రసన్న మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్స్ మూసివేయడం వలన పిల్లలు అంగన్వాడీ కేంద్రాలకు వెళ్లేవాళ్లు పనులు చేసు కుని జీవించి సంపాదించుకునే వారు సమ్మె వలన తల్లులు పిల్లలను చూసుకోవలసిన రావడం వలన పనులకు వెళ్లలేకపోతున్నారు. అందు వలన ఆదాయం తగ్గి పిల్లలకు కూడా పోషకాహారం అందలేక ఇబ్బంది పడుతు న్నారు. ప్రభుత్వం వెంటనే అంగన్వాడీల సమస్యలు పరిష్కరించి వెంటనే అంగన్వాడీ సెంటర్స్ తెరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కేంద్ర ంలో నిరవధిక నిరాహార దీక్షలు చేయడం ప్రారంభించారని అక్కడ ఎవరికైనా ఏమైనా ప్రమాదం జరిగిన ప్రభుత్వమే బాధ్యత వహిలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ, సీఐటీయూ, ఏ. ఆంజనే యులు, జి పద్మ, బి శ్రీదేవి, నిర్మల, సిహెచ్ గాయత్రి, పి. భూమా, పి. ఉమా శంకరి, హరిత, రాజ కుమారి, డి.బీబులు, తదితరులు శిబిరంలో పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలి

విశాలాంధ్ర-వినుకొండ : టీడీపీ నాయకులపై దాడి ఘటనను ఖండించిన మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పట్టణంలోని తిమ్మాయిపాలెం రోడ్డు, పాత మార్కెట్ వద్ద టీడీపీకి చెందిన నాయకులపై పథకం ప్రకారం దాడి చేసి గాయపరిచారని, ఈ సంఘటనతో ఆరుగురు టీడీపీ నాయకులకు గాయాలయ్యాయని, దాడి చేసిన వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని జివి ఆంజనేయులు డిమాండ్ చేశారు. గతంలో కూడా ఇదే విధంగా ఆర్టీసీ బస్టాండ్ వద్ద టీడీపీ నాయకులపై దాడి చేసి గాయపరిచారని ఆయన అన్నారు. టీడీపీ నాయకులపై దాడి ఘటన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జనసేన పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త కొంజేటి నాగశ్రీను అన్నారు.

నేడు రైల్వే గేటు మూసివేత

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రంలోని సత్తనపల్లి అమరావతి కాలచక్ర రహదారిపై ఉన్న రైల్వే గేటు మరమ్మత్తుల నిమిత్తం గురువారం ఉదయం నుంచి మూసి వేయనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. మండలం నలుమూలల నుంచి వచ్చే ప్రయాణికులు ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించి మరో మార్గం వెతుక్కోవాల్సిందిగా కోరారు. మరమ్మత్తుల అనంతరం శుక్రవారం యధావిధిగా గేటు తీసి ఉంచబడునని వారన్నారు. ప్రయాణికులు సహకరించాలని వారు కోరారు.

నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపిన వ్యక్తికి జైలు, జరిమాన

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా ట్రాక్టర్‌ను నడిపి ఒక వ్యక్తి మరణానికి కారకుడు అయిన వాహన చోదకుడు (డ్రైవర్)కు జైలు, జరిమాన విధిస్తూ సత్తెనపల్లి రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ గౌస్ తీర్పు వెలువరించారు. 2017 అక్టోబర్ 14న అమరావతి మండలంలోని నెమలికల్లు గ్రామానికి చెందిన బుల్లా అనిల్ కుమార్ తన ట్రాక్టర్‌లో నకిరకల్లు మండలంలోని కుంకలగుంట గ్రామానికి చెందిన వేమూరి మహేష్ అను అతను సీసీ రోడ్డు నిర్మాణ పనులు కోసం సూపర్‌వైజర్‌గా వచ్చి సదరు అనిల్ కుమార్ నడుపుతున్న ట్రాక్టర్‌లో ఎక్కించుకొని నేమలికల్లు నుంచి ఉంగుటూరు వెళ్లే మార్గంలో ఒక మూలమలుపు వద్ద అతివేగంగా, నిర్లక్ష్యంగా అనిల్ కుమార్ నడపడంతో ట్రాక్టర్ బోల్తా పడి ప్రయాణిస్తున్న వేమూరి మహేష్ మరణించాడు. సంఘటన తాలూకు బాధితుని కుటుంబ సభ్యుల ఫిర్యాదును అమరావతి పోలీస్ వారికి ఇవ్వగా కేసు నమోదు చేసుకుని న్యాయస్థానంలో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. సుదీర్ఘ విచారణ అనంతరం బుల్లా అనిల్ కుమార్‌కు సెక్షన్ 304 ఏ క్రింద ఆరు నెలలు, ఎంవీ యాక్ట్ 181 క్రింద మూడు నెలలు ఏక కాలంగా ఆరు నెలలు శిక్షను అనుభవించాలని, రూ.5వేలు జరిమాన విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

సర్పంచ్‌లకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచులకు శిక్షణ తరగతులు ఏర్పాటు చేశారు. అభివృద్ధి ప్రణాళికలు అంశంపై అవగాహన కల్పించారు. 2024-25 తారీకు సంబంధించిన నిధులు చేపట్టవలసిన పనులు గుర్తించవలసిన పనుల గురించి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవి నరసింహారావు, శ్రీనివాసరావు, మండల పరిధిలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

దేవస్థానం పునర్నిర్మాణానికి విరాళం

విశాలాంధ్ర వినుకొండ : పట్టణ అభివృద్ధి సేవా సంఘం ఆధ్వర్యంలో పునర్నిర్మాణం జరుగుతున్న కొండపైన రామలింగేశ్వర స్వామి దేవస్థానమునకు ఫస్ట్ వార్డ్ స్కూల్ ఎదురుగా నివాసం పొట్లూరి కోటేశ్వరావు జ్ఞాపకార్థంగా వారి ధర్మపత్నిని వరలక్ష్మమ్మ టీచరు అదే విధంగా వారి కుటుంబ సభ్యులు మురళీకృష్ణ ఒక లక్ష 116 రూపాయలను వినుకొండ పట్టణ అభివృద్ధి సేవా సంఘం కమిటీ వారిని ప్రత్యేకంగా ఇంటికి పిలిపించుకొని నగదు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా మేము భావిస్తున్నామని వరలక్ష్మి తెలిపారు. కమిటీ వారు వారికి దృశ్యాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెండాల పుల్లారావు, అధ్యక్షులు పులిపాటి రామారావు, సెక్రటరీ జాజుల మాల్యాద్రి, మల్కా రామ తులసిరెడ్డి, దండు చెన్నయ్య, రెడ్డి నగేష్ , కొత్త మాస శివ, ప్రముఖ న్యాయవాది బత్తుల రమేష్ , తదితర కమిటీ బృందం పాల్గొన్నారు.

వినుకొండను సర్వమత శాంతియుత సమ్మేళనా నగరంగా నిర్మిద్దాం

విశాలాంధ్ర-వినుకొండ: వినుకొండ పట్టణాన్ని సర్వమత శాంతియుత సమ్మేళనా నగరంగా తీర్చి దిద్దుదామని, కక్షలు కార్పణ్యాలు లేని శాంతియుత పట్టణంగా, మతాలకతీతంగా అందరూ ఐక్య మత్యంతో శాంతియుతంగా జీవించుటకు ప్రజలందరూ సహకరించాలని సీపీఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ సంద్రపాటి సైదా అన్నారు. పట్టణంలోని జయతి హాస్పిటల్‌లో కనుమ రోజున జరిగిన గొడవలో తలకు గాయాలైన టీడీపీ నాయకులు చెరుకుంపాలెం షమీం ఖాన్, షేక్ అక్బర్ బాషాలను పరామర్శించిన వారు మాట్లాడుతూ పట్టణంలో కనుమ పండుగ రోజున జరిగిన సంఘటనలు దురదృష్టకరమని దాడులు చేసి బాధితుల తలలు పగలగొట్టిన వారిని పోలీసు వారు వెంటనే అరెస్టు చేసి కఠినమైన శిక్షలు విధించాలని వారు డిమాండ్ చేశారు. దెబ్బలు తగిలి తలలు పగిలి హాస్పిటల్లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించవలసిన ఎమ్మెల్యే తన పార్టీ కార్యకర్తలతో గవర్నమెంట్ హాస్పటల్‌కి వెళ్లి తలలు పగిలిన బాధితులపైనే వారే నేరం చేశారని వైసీపీ వారిపై దాడి చేశారని తప్పుడు కేసులు బనాయించమని పోలీసులను ఆదేశించడం సరైనది కాదని చాలా దుర్మార్గమని ఖండించారు. వినుకొండ నియోజకవర్గంలో 1952, 1962 సంవత్సరంలో పులుపుల వెంకట శివయ్య వినుకొండ శాసన సభ్యునిగా గెలిచారని 1983, 1985 గంగినేని వెంకటేశ్వరరావు సీపీఐ ఎమ్మెల్యేగా గెలిచా రని, డాక్టర్ వీరపనేని ఎలమందరావు, మక్కెన మల్లికార్జునరావు, జీవి ఆంజనేయులు ఇలా అనేక మంది శాసన సభ్యులుగా గెలిచారని ఎన్నడూ ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగలేదని వినుకొండ పట్టణానికి పఠాన్ ఖాసిం ఖాన్ 17 సంవత్సరాలు సర్పంచిగా, సంద్రపాటి సైదా తొమ్మిది సంవత్సరాలు సర్పంచిగా మున్సిపాలిటీకి వైస్ చైర్మన్‌గా, చైర్మన్‌గా నాలుగు దఫాలు పట్టణానికి బాధ్యతలు నిర్వహించిన నాటి నుండి నేటి వరకు వినుకొండలో గత 46 సంవత్సరాలుగా మేము రాజకీయాలు దగ్గరగా చూసామని ఎప్పుడు ఇలాంటి దౌర్జన్యకర సంఘటనలు జరగడం కానీ లేదా శాసన సభ్యులు వాటిని ప్రోత్సహించడం కానీ ఎన్నడు జరగలేదని కొందరు ఆధిపత్యం పెత్తనం చెలాయించడం కోసం ప్రయత్నాలు చేసి దెబ్బ తిన్నారని ఈ పట్టణంలో ఈ నియోజకవర్గంలో రౌడీయి జాన్ని ఆధిపత్య పెత్తందారి విధానాన్ని కమ్యూనిస్టు పార్టీ సీపీఐ వ్యతిరేకిస్తు ందని ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ ప్రజల హక్కుల కోసం సమస్యలపై అనేక పోరాటాలు చేసిందని ప్రజలు శాంతియుతంగా జీవించుటకు అనేక శాంతియుత పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. గత సంవత్సరం నుండి జరుగుతున్న అనేక సంఘటనలు వాటిలో శాసన సభ్యులు బ్రహ్మ నాయుడు దగ్గర ఉండి నిర్వహిస్తున్న పాత్ర ప్రజలందరూ గమనిస్తున్నారన్నారు. శాసన సభ్యుడు నియోజకవర్గానికి తండ్రి పాత్ర పోషించాలని గెలిచే వరకే రాజకీయాలని గెలిచిన తర్వాత అందరినీ కలుపుకొని ముందుకు వెళ్లాలని ఏమైనా సమస్యలు ఉన్నా తగాదా లున్నా ఇరువురిని పిలిపించి రాజీ పెట్టి సమస్యలు పరిష్కరించవలసిన బాధ్యత శాసన సభ్యునిపై ఉన్నదని అప్పుడే ప్రజలు వారిని ఆదరిస్తారన్నారు. ఈ నేపథ్యంలో పట్టణంలో జరుగుతున్న రౌడీ యిజం విచ్ఛిన్న కర సంఘటనలు ప్రజల మధ్య కులాలు మతాల మధ్య వైషమ్యాలు రేపుతున్నవని ఇది పట్టణానికి నియోజకవర్గానికి మంచిది కాదని ప్రజలు దీనిని గమనించి అప్రమత్తంగా ఉండాలని దుష్టశక్తులకు వ్యతిరే కంగా పోరాడుటకు సిద్ధంగా ఉండాలని కోరారు. సీపీఐ ప్రజా స్వామ్య విలువలను కాపాడుటకు రౌడీయిజాన్ని అంత మొందించుటకు ప్రజలు శాంతియుతంగా జీవించుటకు బాధితులకు అండగా ఉండుటకు నిక్కచ్చిగా నిలబడి పోరాడుతుందని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ నియో జకవర్గ కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా నాయకులు ఉలవల పూడి రాము, వినుకొండ మండల కార్యదర్శి బూదాల సాగర్ బాబు, నియోజకవర్గ కమిటీ సభ్యులు పిన్నబోయిన వెంకటేశ్వర్లు భాషా పాల్గొన్నారు.

గాయపడిన వారిని ప్రముఖులు పరామర్శ

విశాలాంధ్ర వినుకొండ : టీడీపీ నాయకులపై దాడికి పాల్పడిన వారిని అరెస్ట్ చేయాలని వినుకొండ పోలిస్ స్టేషన్ ముందు పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు-

మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు.

స్థానిక పట్టణం నందు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలపై వైకాపా నాయకులు పక్కా ప్లాన్ ప్రకారం మంగళవారం సాయంత్రం దాడి చేయడం జరిగింది. అది తెలుసుకున్న పల్నాడు జిల్లా తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు, మాజీ శాసన సభ్యులు జీవి ఆంజనేయులు చికిత్స పొందుతున్న వారిని పరామర్శించారు.

టీడీపీ నాయకులను పరామర్శించిన లీలావతి:

విశాలాంధ్ర వినుకొండ : స్థానిక పెద్ద మసీదు వద్ద మంగళవారం రాత్రి వైసీపీ దుండగులు మారణాయుధాలతో దుర్మార్గంగా టీడీపీ నాయకులపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. దాడిలో తీవ్రంగా గాయపడిన టీడీపీ రాష్ట్ర కార్యదర్శి షమీంఖాన్, పట్టణ పార్టీ అధ్యక్షులు అయూబ్ ఖాన్, బాబావలి, అక్బర్ బాషా, షఫీలను పరామర్శించిన శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి.

రాష్ట్ర టీడీపీ ముస్లిం నేతలు:

విశాలాంధ్ర వినుకొండ : రాజకీయ స్వలాభం కోసం పచ్చని గ్రామాల్లో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మ నాయుడు చిచ్చు పెట్టి పబ్బం గడుపుతున్నాడని పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు ఆరోపించారు. వైసీపీ దాడిలో తీవ్రంగా గాయపడి జయతి వైద్య శాలలో చికిత్స పొందుతున్న టీడీపీ నాయకులను రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు మౌలానా ముస్తాక్ అహ్మద్, పల్నాడు జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు అమీర్ అలీలతో కలిసి జీవి పరామర్శించారు. వైసీపీ మూకలు పోలీసులను అడ్డం పెట్టుకొని టీడీపీ వారి పై దాడులకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. గత కొన్ని నెలల క్రితం ఇదే విధంగా టీడీపీ నాయకుల పై హత్య యత్నానికి పాల్పడిన పుట్టికి నేటికి వారి పై పోలీసులు చర్యలు చేపట్టలేదన్నారు. దీనిని అదునుగా చేసుకొని తిరిగి దాడులకు పాల్పడ్డారని, దాడికి పాల్పడిన వారిని 48 గంటల్లో అరెస్ట్ చేయని పక్షంలో మూల్యం చెల్లిన్చుకోక తప్పదని హెచ్చరించారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1989-90 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం నిర్వహించారు. 33 సంవత్సరాల తర్వాత వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఇంతమంది రావడానికి ఏడు సంవత్సరాల శ్రమ ఉందని పూర్వ విద్యార్థులు తెలిపారు.

కల్చరల్ అండ్ క్రాఫ్ట్ రిసోర్స్ సెంటర్‌కు హాజరైన ఎస్తేరు రాణి

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండల పరిధిలో లగడపాడు గ్రామానికి చెందిన ఎంపీపీ స్కూల్ డిపిఈపి పాఠశాల ప్రధానోపాధ్యాయిని బండి ఎస్తేరు రాణి, కల్చరల్ అండ్ క్రాఫ్ట్ రిసోర్స్ సెంటర్ ఉదయపూర్ నందు నిర్వహించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ పది రోజుల వర్క్ షాప్ కు హాజరయ్యారు. మన రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఉపాధ్యాయ బృందం హాజరవగా అందులో ఎస్తేరు రాణి ఒకరు ఈ వర్క్ షాప్‌లో విద్యార్థులకు వివిధ రకాల సబ్జెక్టుల్లో ఆర్ట్ అండ్ క్రాఫ్ట్‌ను కల్చర్ను సమ్మిళితం చేస్తూ విద్యాబోధన ఏ విధంగా చేయాలో తెలియజేశారని ఉపాధ్యాయిని చెప్పారు. అన్ని రాష్ట్రాల కల్చర్స్ ను ఇక్కడ ప్రదర్శించడం జరిగినదని, ట్రైనింగ్‌లో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఇక్కడ నేర్పించిన విషయాలను స్థానిక పాఠశాలలో అమలు పరుస్తామని, సిసిఆర్టి ఉదయపూర్ వారు పాఠశాలకు అందించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ కిట్ను ఉపయోగించి బోధిస్తానని తెలియజేశారు. తనకు ఈ అవకాశం కల్పించిన డీఈవో శామ్యూల్ కి, ఎంఈఓ ఏ కుల ప్రసాద్ రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

జీఎంసీ నూతన సీఎంహెచ్‌వోగా డాక్టర్ ఆషా



విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: గుంటూరు నగరపాలక సంస్థ నూతన సీఎంఓహెచ్ గా ఏలూరు జిల్లా, నూజివీడు డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో గా విధులు నిర్వహిస్తున్న సివిల్ సర్జన్ డాక్టర్ డి.ఆషాని బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఓ.ఆర్.టి. నం.17 ని విడుదల చేసింది. బుధవారం నగర కమిషనర్ కీర్తి చేకూరిని డాక్టర్ ఆషా కమిషనర్ చాంబర్‌లో కలిసి జాయినింగ్ ఆర్డర్ అందించారు. నగరంలో మెరుగైన పారిశుధ్యం అందించడంలో ప్రజారోగ్య విభాగం మరింత బాధ్యతగా పని చేసేలా కృషి చేయాలని కమిషనర్ సూచించారు.

జగనన్న ఆరోగ్య సురక్షకు విశేష స్పందన

- తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరి ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష తొలి, రెండో విడత కార్యక్రమాలకు విశేష స్పందన లభించిందని గుంటూరు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా పేర్కొన్నారు. తూర్పు నియోజకవర్గంలోని 6వ, 53వ డివిజన్లలో ఉన్న 35వ సచివాలయం యూపీహెచ్‌సీ వెంగళరావు నగర్, 154 సచివాలయంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పేదవాడికి వైద్యాన్ని చేరువ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డికే దక్కుతుందన్నారు. కార్పొరేట్ వైద్యాన్ని పేదల ఇంటి ముంగిట పెట్టిన పేదల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకుని సీఎం పీఠంపై కూర్చోపెట్టేందుకు రాష్ట్ర ప్రజలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ దుపాటి వంశీ, వైసీపీ నాయకులు దుపాటి సాల్మన్, అనిల్, మహేష్, రవిరాజ్, 6వ వార్డు ఇంచార్జ్ జఫర్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నవరంలో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-రొంపిచర్ల: మండలంలో అన్నవరం గ్రామంలో బుధవారం జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పర్యటించారు. ఆ గ్రామంలో గల ఎస్ సి కాలనీలో గల అంగన్వాడీ కేంద్రమును సందర్శించారు. ఆ కాలనీలో నివాసముంటున్న ఒక గర్భిణీ స్త్రీ ఇంటికి వెళ్లి అంగన్వాడీ కేంద్రము నుండి అందుతున్న కోడిగుడ్లు, పాలు, బియ్యం, కందిపప్పు, ఆయిల్ గురించి అడిగి తెలుసుకొన్నారు. అంగన్వాడీ కేంద్రం లో ఉన్న పిల్లలకు కోడి గుడ్లు వేడి చేసి ఇస్తున్నారా,లేదా, అని అడిగి తెలుసుకొన్నారు. అన్ని సక్రమంగా ఉండడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. అంగన్వాడీ కేంద్రం పనితీరును అక్కడ ఉన్న వారిని అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జి. అంకారావు, సిడిపిఓ ఉమామహేశ్వరి, ఐసిడియస్ సూపర్ వైజర్ శశిదేవి, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉపరాష్ట్రపతి పర్యటన

విశాలాంధ్ర-యడ్లపాడు: భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు బుధవారం యడ్లపాడు లోని ఎన్ఎస్ఎల్ నూలుమిల్లుకు విచ్చేసారు. గుంటూరు నుండి నరసరావుపేట వెళుతూ మార్గమధ్యంలో మిల్లులో కొద్ది సేపు ఆగారు. మిల్లు అధినేత మండవ ప్రభాకరరావు, మిల్లు జనరల్ మేనేజర్ (హెచ్‌ఆర్) నరసింహారావు, చిలకలూరిపేట బీజేపీ నేత పోట్రు పూర్ణచంద్రరావు, పలువురు పార్టీ నేతలు, పారిశ్రామిక దిగ్గజం గోరంట్ల పున్నయ్య చౌదరి, నూలు మిల్లుల యజమానులు, ఆయనను కలిశారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు చేపట్టాలి

విశాలాంధ్ర-దుర్గి : గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని మండల పంచాయతీల అధికారి జీఎల్ఎన్ గుప్తా పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో బుధవారం గ్రామ పంచాయతీల రాబడి, పరిపాలన విధానంపై పంచాయతీ కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికలు అను గుణంగా గ్రామాల్లో గ్రామ సభలు పెట్టి అజెండా ద్వారా పనులు చేపట్టాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గ్రామ పంచాయతీలకు వచ్చిన నిధులను బట్టి ప్రభు త్వం ఇచ్చిన మార్గదర్శకాల మేరకు పనులు చేపట్టాలని అన్నారు. పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలో అందరిని బాగస్వాములు చేయాలని, ఎంపీడీవో ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం గ్రామ సభలు నిర్వహించాలన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల టీముల ఎంపిక చేయాలని, బాల, మహిళా సభలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆదాయ వనరుల అంచనాలు తయారు చేయడం, పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీ, ప్రతి గ్రామ పంచాయతీలో 5 ఫంక్షనల్ కమిటీలను ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఓ శివ ప్రసాద్, పీఆర్ ఏఈ వెలుగొండారెడ్డి, ఏపీఓ చిన వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ గ్రేడ్-5లు, డీఏలు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఉత్సవంలా చేసుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఒక ఉత్సవంలా చేసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. అంబేద్కర్ అంటే ఒక ప్రాంతానికో...ఒక రాష్ట్రానికో..ఒక దేశానికో పరిమితమైన వ్యక్తి కాదని, విశ్వ మానవుడు అంబేద్కర్ అని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఈ నెల 19న విజయవాడలో అంబేద్కర్ స్మృతివనం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయంతం చేసుకునే నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని బుధవారం సాయంత్రం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజిని మాట్లాడుతూ విజయవాడలో జగనన్న ప్రభుత్వం నిర్మించింది కేవలం ఒక విగ్రహాన్ని కాదని..బడుగు, బలహీన వర్గాల కలలను సాకారం చేసే ఒక గొప్ప కట్టడం అని కొనియాడారు. అంబేద్కర్ స్మృతివనం ఒక విప్లవమై నిలుస్తుందని, అంబేద్కర్ ప్రతిపాదించిన సిద్ధాంతం విశ్వ మానవాళికి ఉపయోగపడేది అని చెప్పారు. పశ్చిమ నియోజకవర్గ పరిశీలకుడు రాతంశెట్టి సీతారామాంజనేయులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తున్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని, బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వంగా జగనన్న ప్రభుత్వం ముందుకు సాగుతోందని చెప్పారు.

ప్రజాధనం దోచుకునేందుకు అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు

విశాలాంధ్ర-తుళ్లూరు: ప్రజాధనం దోచుకునేందుకే ప్రభుత్వం విజయవాడలో 125 అడుగుల బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసిందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. అమరావతి రాజధానిలో బిఆర్ అంబేద్కర్ స్మృతి వనంను వైసిపి ప్రభుత్వం ధ్వంసం చేసిందని మండిపడ్డారు. అమరావతిని నాశనం చేసిన విధంగానే స్మృతి వనం ను అభివృద్ధి చేయకుండా విజయవాడలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం నెలకొల్పడం రాజకీయ లబ్ది కేసమే నన్నారు. రాజధాని అమరావతి లోని స్మృతి వనంను ఆనందబాబు, మరో పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆనంద బాబు మాట్లాడుతూ రాజధానిలో స్మృతి వనం ఏర్పాటు కోసం టిడిపి ప్రభుత్వం 20 ఎకరాలు కేటాయించిందని, రూ.36 కోట్ల మేర అభివృద్ధి పనులు చేయడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం ఏ మాత్రం అభివృద్ధి చేయకుండా అంబేద్కర్ విగ్రహాలను దొంగిలించడం సిగ్గు చేటన్నారు. అంబేద్కర్ విగ్రహం, స్మృతి వనం నిర్మాణానికి రూ 137 కోట్లు వ్యయం అవుతుందని టిడిపి ప్రభుత్వం అంచనా వేసిందని చెప్పారు.హైదరాబాద్ లో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి కేసీఆర్ ప్రభుత్వం రూ.150 కోట్లు వ్యయం చేయగా, వైసిపి ప్రభుత్వం రూ.404 కోట్లుగా చెబుతోందని, విగ్రహం పేరుతో ప్రజల సొమ్ము దోచుకున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రతీ రోజూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అపహస్యం చేస్తూనే ఉందన్నారు. విగ్రహం ఏర్పాటుతో దళితులపై మానభంగాలు, హత్యలు, మూత్ర విసర్జన, శిరోముండనం గావించడం లాంటి పాపాలు పోతాయా..అని ప్రశ్నించారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు పి మాణిక్యరావు, పులి చిన్నా, బెజ్జం రామకృష్ణారావు, జయపాల్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన

విశాలాంధ్ర-తాడికొండ : వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తుందని తెలుగుదేశం పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ గని ఆరోపించారు. నియోజకవర్గ కేంద్రమైన తాడికొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం మైనార్టీ సంఘ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గని మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాలు కాలంలో మైనార్టీలపై దాడులు పెరిగాయని, వారు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గుంటూరు పార్లమెంటరీ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి షేక్ రిజ్వాన జిలాని, మధు పాల్గొన్నారు.

శాంతి భద్రతలకు ఆటంకం కలిగిస్తే రౌడీ షీట్స్ నమోదు చేస్తాం

విశాలాంధ్ర-వినుకొండ : పట్టణంలో మంగళవారం సాయం త్రం టీడీపీ - వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ జరిగి పలువురికి గాయాలు అయ్యాయి. ఈ సంఘటన పై పట్టణ సీఐ సాంబ శివరావు మాట్లాడుతూ పట్టణంలో లా&ఆర్డర్‌కు ఏవరైనా ఆటంకం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, చోటా నాయ కులు కొందరు తమ వెంట పది, ఇరవై మందిని వెంటే సుకుని జులుం చూపించాలని ప్రయత్నిస్తే లాఠీలకు పని చేప్పా ల్సి వస్తుందన్నారు. శాంతి భద్రతలకు ఏవరైనా ఆటంకం కలిగిస్తే వారిపై కేసులు నమోదు చేసి రౌడీషీట్ ఓపెన్ చేస్తామని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ సామరస్య వాతావరణంలో స్నేహ పూర్వకంగా ఉండాలని సూచించారు. పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్పీ, డీఎస్పీ ఆదేశాలతో ముందస్తు చర్యల్లో భాగంగా నాలుగు ప్రాంతాల్లో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసామని సీఐ తెలిపారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-శావల్యాపురం: విద్యార్థి దశలో జరిగిన మరపురాని జ్ఞాపకాలను నెమరు వేసుకునేందుకు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికీ మరువలేమని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. మండలంలోని వేల్పూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. వారంతా చిన్ననాటి స్నేహితులు, ఒకే చోట చదువు కున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. పూర్వ విద్యార్థులు కందుల నాగమల్లేశ్వరి, జ్యోతి శ్రీను, కోటా రాకేష్, మాదాల సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ఉప తహశీల్దార్‌గా రాజారావు

విశాలాంధ్ర-రెంటచింతల: రెంటచింతల రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న జె రాజారావుకు ఉప తహశీల్దార్ పదోన్నతి వచ్చింది. వీరిని గురజాల ఆర్డీఓ కార్యాలయానికి బదలీ చేస్తూ ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు. పదోన్నతి పొందిన రాజారావును తహశీల్దార్ పుల్లారావు పలువురు రెవిన్యూ అధికారులు అభినందించారు.

టీడీపీకి మద్దతు ప్రకటించిన ఐటి ఉద్యోగులు

విశాలాంధ్ర-వినుకొండ : తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులును వినుకొండ నూజెండ్ల మండలాలకు చెందిన 120 మంది ఐటి ఉద్యోగులు, అయినవోలు గ్రామానికి చెందిన చెన్ను రమేష్ ఆధ్వర్యంలో డాక్టర్ పారా వెంకట లక్ష్మయ్యతో కలసి తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికారు. పల్నాడు ప్రాంతానికి చెందిన డాక్టర్ వెంకట లక్ష్మయ్యకి నరసరావుపేట పార్లమెంట్ టికెట్ వచ్చే విధంగా పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడును ఒప్పించాలని జిల్లా పార్టీ అధ్యక్షులు జీవి ఆంజనేయులుకు ఐటి ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. ఎంతో మందిని సివిల్ సర్వీస్ అధికారులుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా ఉద్యోగాలు వచ్చే విధంగా తీర్చి దిద్దిన అనుభవం, శక్తి సామర్థ్యాలు టీడీపీ పార్టీకి ఎంతో అవసరం అని ఐటీ ఉద్యోగులు తెలియ జేశారు. వినుకొండ ప్రాంతానికి చెందిన డాక్టర్ పార వెంకట లక్ష్మయ్య కు నరసరావుపేట ఎంపీ స్థానాన్ని కేటాయించాలని లక్ష్మయ్య సమక్ష ంలో తెలుగు దేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు కి విజ్ఞప్తి చేస్తానని జీవి ఆంజనేయులు అన్నారు. తన ఎంపీ అభ్యర్థిత్వానికి సహకరిస్తానని హామీ ఇచ్చిన జీవీ ఆంజనేయులు కి కృతజ్ఞతలు తెలిపారు.

రాజకీయ నైపుణ్య నేరస్థుడు చంద్రబాబు

విశాలాంధ్ర-సత్తెనపల్లి రూరల్ : కడిగిన ముత్యంలాగో, తెల్లని వస్త్రంలాగో చంద్రబాబునాయుడు బయటపడతారని ఆశించిన తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడుకి సుప్రీంకోర్టు తీర్పు ఆశనిపాతంలా మారిందని రాష్ట్ర జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు అన్నారు. బుధవారం నియోజకవర్గ కార్యాలయంలో ఆయన ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు కేసును సుప్రీంకోర్టులో కొట్టివేయడం గాని, క్వాష్ చేయడం గాని జరగలేదన్నారు. ఇద్దరు న్యాయమూర్తులు భిన్నమైన తీర్పులు ఇచ్చినా, కేసు పూర్వపరాలు, అరెస్టు, రిమాండ్ జోలికి వాళ్ళు వెళ్లలేదన్నారు. ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని విచారణకు ప్రొసీడ్ అన్నట్లుగా తీర్పు ఉందని అంబటి రాంబాబు వివరించారు. చట్టం నుంచి ఇక పారిపోవటం కుదరదని, శిక్ష తప్పదని అన్నారు. ఇప్పుడు స్కిల్ స్కామ్ కేసులో రూ.370 కోట్లు అడ్డంగా బొక్కేసి దొరికిపోయాడన్నారు. సుప్రీంకోర్టులో చంద్రబాబునాయుడు కేసు క్వాష్ కాకపోయినా, కుప్పంలో మాత్రం చంద్రబాబును రానున్న ఎన్నికల్లో ప్రజలు క్వాష్ చేస్తారని ఆయన స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లకు అమెజాన్ ఇండియా సహాయం

విశాలాంధ్ర-గుంటూరు: తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌పై మిచాంగ్ తుఫాను విధ్వంసక ప్రభావం నుంచి తక్షణమే ఉపశమనం కలిగించేందుకు, ప్రభావిత వర్గాలకు క్లిష్టమైన సామాగ్రిని అందించడానికి అమెజాన్ ఇండియా తన విపత్తు సహాయ నెట్‌వర్క్‌ను వేగంగా యాక్టివేట్ చేసింది. రిసోర్స్ సెంటర్ ఫర్ పార్టిసిపేటరీ డెవలప్‌మెంట్ స్టడీస్, యే ఇండియా, స్వస్తి, అసోసియేషన్ ఫర్ ది సోషల్, ఎడ్యుకేష నల్ అండ్ ఛారిటబుల్ యాక్టివిటీస్ ఫర్ ది పూర్ కమ్యూనిటీస్, గ్లోబల్ రిలీఫ్ యాక్టివిటీస్ ఆఫ్ పూర్ అండ్ ఎక్యుమెనికల్ సొసైటీ, యునిసెఫ్ లతో సన్నిహితంగా పని చేసింది. అమెజాన్ ఇండియా ఇప్పటికే వెయ్యి షెల్టర్ కిట్‌లు, దాదాపు 2500 రేషన్ కిట్‌లు, 2000 రెడీ టు ఈట్ మీల్స్, 600 టార్పాలిన్ షీట్‌లు, దాదాపు 3000 బ్లాంకెట్‌లను చెన్నై, చెంగల్‌పట్టు జిల్లా, చిత్తూరు జిల్లాలోని బాధిత వర్గాలకు అందించింది.

విద్య, వైద్యంలో విప్లవాత్మక మార్పులు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి వీవర్స్ కాలనీ నగర పాలక సంస్థ హైస్కూల్లో స్థానిక గణపతి నగర్‌లోని ఇందిరానగర్ డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో బుధవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో సాధారణ వ్యాధులతో పాటు ఆర్థోపెటిక్, నేత్ర, స్త్రీల సంబంధిత వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరాన్ని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసీపీ గంజి చిరంజీవి సందర్శించారు. శిబిరంలో రోగులకు అందిస్తున్న సేవలు గురించి ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి.అనూషను అడిగి తెలుసుకు న్నారు. వారు శిబిరంలో అందుతున్న వైద్య సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు కళ్ళజోళ్ళు, మందులు, పలువురికి ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు మునగాల మల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటి లింకు డాక్యుమెంట్లు పోయినవి

కటికం వీరాంజినేయులు, తండ్రి గోపాల్ అను నేను పల్నాడు జిల్లా, గురజాల మండలం, గురజాల నివాసినైయున్నాను. అయితే నేను హక్కుదారుడినిగా ఉన్న డాక్యుమెంట్ నెంబర్ **661/2015**గా గల ఇంటి లింకు డాక్యుమెంట్లు గత నెల **15**న పనిపై రెవెన్యూ కార్యాలయానికి ఆటోలో వెళ్లి వస్తుండగా కనిపించకుండా పోయినవి. ఎంత వెతికినమూ కనబడటం లేదు. ఎవరికైనా దొరికిన యెడల సెల్ నెం. **9704194310**కు తెలియ చేయగలరు.